News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

| సంపుటి : 03 | సంచిక :275 | ఖమ్మం | శనివారం నవంబర్ 15, 2025 | CK NEWS | పేజీలు : 08 |
|---|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





వివరాలు 2లో..

# బిహార్ విజయం ఆల్ టైమ్ రికార్డ్

- బిహార్‌లో చరిత్రాత్మక విజయం
- 202 స్థానాల్లో జయభేరి
- నీతీశ్‌కే పట్టంకట్టిన బిహారీ ఓటర్లు
- తుడిచిపెట్టుకుపోయిన మహాగర్‌బంధన్
- రాఘోపుర్‌లో అతి కష్టమ్మీద గెలిచిన తేజస్వీ

న్యూ ఢిల్లీ: ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజామోదం ఉండటం వల్లే బిహార్‌లో ఘన విజయం సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో ఎన్డీయే సర్కార్ అఖండ విజయం సాధించడంతో ఢిల్లీ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానికి పార్టీ కార్యాలయం వద్ద ఘనస్వాగతం లభించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గానూ ఎన్డీయే 202 సీట్లు కైవసం చేసుకోగా తేజస్వి సారథ్యం లోని మహాగర్ బంధన్ కేవలం 35 సీట్లతో ఘోర వైఫల్యాన్ని చవిచూసింది.

## జూబ్లీహిల్స్ గెలుపు
### మా బాధ్యతను మరింత పెంచింది

- కేసీఆర్ గురించి అందుకే మాట్లాడను: జూబ్లీహిల్స్ ఫలితంపై రేవంత్ రెడ్డి స్పందన
- ఈ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనందువల్ల ఆయన గురించి మాట్లాడబోనన్న రేవంత్
- కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని సూచన



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సంగతి తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను అభినందించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూబ్లీహిల్స్ గెలుపులో అండగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. జూబ్లీహిల్స్ గెలుపు ప్రజల యొక్క ఆశీర్వాదామని.. గెలిస్తే ఉప్పొంగం, ఓడితే కుంగిపోమని అన్నారు సీఎం రేవంత్.కాంగ్రెస్ కు తెలిసిందల్లా ప్రజా సమస్యల పరిష్కారమేనని..

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం



- 24,729 ఓట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచిన నవీన్‌యాదవ్
- సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయిన భారత రాష్ట్ర సమితి
- డిపాజిట్ కోల్పోయిన భాజపా

: అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఉప ఎన్నిక ఎంతో ఉత్కంఠకు తెరదీయగా ఫలితం తొలి రౌండ్ నుంచి ఏకపక్షంగా సాగింది. ముందస్తు సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలకు అందనంతగా తిరుగులేని ఆధిక్యం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌పై

వివరాలు 2లో..



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను వైభవంగా నిర్వహిద్దాం

- రాష్ట్ర భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్ రూపొందించుకోబోతున్నాం
- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో వారి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. సమన్వయంతో వ్యవహరించి సమ్మిట్‌ను వైభవంగా నిర్వహిద్దామన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల

వివరాలు 2లో..

## గెలిచినా.. ఓడినా ప్రజల పక్షాన కొట్లాడుతం



- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమిపై స్పందించిన కేటీఆర్
- ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటామన్న కేటీఆర్
- కార్యకర్తలు, మాగంటి సునీత ఎంతో కష్టపడ్డారన్న కేటీఆర్
- ఉప ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలుసని వ్యాఖ్య

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రతిపక్షంగా తమ పాత్రను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిర్విరామంగా కృషి చేసిన కేసీఆర్ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో

వివరాలు 2లో..

## శ్రీనగర్ పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు.. ఏడుగురు అధికారులు దుర్మరణం

- మృతుల్లో పోలీసులు, ఫోరెన్సిక్, రెవెన్యూ అధికారులు
- ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు పేలడంతో ప్రమాదం
- గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమం
- ఈ పేలుడు పదార్థాలు ఢిల్లీ పేలుళ్ల సూత్రధారుల నుంచే స్వాధీనం



వివరాలు 2లో..

## చట్ట ప్రకారమే పనులు చేపట్టండి

- అధికారం చెలాయిస్తే.. మేమేంటో రుచి చూపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు హెచ్చరిక

హైడ్రాకు అధికారం ఉంటే.. అంతకంటే ఉన్నతమైన అధికారం తమకు ఉందని హైకోర్టు పేర్కొంది. మీరు అధికారం చెలాయిస్తే కోర్టు అధికారం ఏమిటో రుచి చూపించాల్సి ఉంటుందని, ఆ పరిస్థితి రానివ్వకూడదంటూ



వివరాలు 2లో..

# బిహార్ విజయం ఆల్ టైమ్ రికార్డ్ ప్రధాని మోదీ..

- మొదటి పేజి తరువాయి

కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారం లోకి రాదు: బిహార్ ప్రజలు ఎన్డీయేకు చారిత్రక తీర్పు ఇచ్చారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారం లోకి రాదని విపక్ష కూటమికి చురకలు అంటించారు. భవిష్యత్తులో అసాధారణమైన అభివృద్ధిని రాష్ట్రం చూడనుందని భరోసా ఇచ్చారు. ఎన్డీయేకు 2010 తర్వాత అసాధారణమైన తీర్పును ఈరోజు ప్రజలు ఇచ్చారని, ఎన్డీయే లోని అన్ని పార్టీల తరఫున తాను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్ లోని కొన్ని పార్టీలు బుజ్జగింపు రాజకీయాల కోసం మహిళలు, యూత్ (మై)ను వాడుకునే వారని, అయితే ఈ ఫార్ములా ఇప్పుడు బెడిసికొట్టిందని అన్నారు. దేశంలో యువ జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో బిహార్ ఒకటని, ఇందులో అన్ని కులాలు, మతాలకు చెందిన వారున్నారని మోదీ చెప్పుకొచ్చారు. వారి కోరికలు, ఆకాంక్షలు, కలలకు గతం లోని జంగిల్ రాజ్ సర్కార్ గండి కొట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలు బిహార్ అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. తన ప్రచారంలో రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనాలని తాను విజ్ఞప్తి చేశానని, అందుకు తగినట్టుగానే అన్ని రికార్డులను ఓటర్లు బ్రేక్ చేశారని ప్రశంసించారు. గౌరవప్రదమైన బీహార్‌కే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

### అతి పెద్ద పార్టీగా భాజపా

ఈ ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా భాజపా అవతరించింది. ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. దాని స్ట్రైక్‌రేట్ 88శాతంగా ఉంది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. పార్టీ స్ట్రైక్‌రేట్ 84%.

ఎన్డీయే కూటమిలోనే ఉన్న లోక్ జన్‌శక్తి (రాంవిలాస్) పార్టీ 28 చోట్ల పోటీ చేసి 19 చోట్ల గెలిచింది. (ఒకచోట ఆ పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది.)

గత ఎన్నికల్లో 43 సీట్లతో సరిపెట్టుకున్న జేడీయూ ఈసారి ఆ సంఖ్యను 85కు పెంచుకుని సత్తా చాటింది.

జీతన్‌రాం మాంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 6 చోట్ల పోటీ చేసి 5 చోట్ల గెలిచింది.

రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) 6 చోట్ల పోటీ చేసి 4 చోట్ల విజయం సాధించింది.

### ఆర్జేడీ అతి పేలవ ప్రదర్శన

పలు సర్వేల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందున్న ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. పార్టీని గెలిపించడం మాట అటుంచి తానే సొంతంగా సాధారణ మెజారిటీతో గెలిచారు. రాఘోపూర్‌లో ఎన్డీయే నేత తొలుత ఆయనను ఓడించినంత పని చేశారు. 141 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 చోట్ల గెలిచి పార్టీ చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శన చేసింది. 61 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ మరీ ఘోరంగా 6 చోట్లే గెలిచింది. 20 చోట్ల పోటీ చేసిన లెఫ్ట్ పార్టీలు 3 చోట్ల విజయం సాధించాయి. 12 చోట్ల పోటీ చేసిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ ఒక్కచోటా గెలవలేదు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రాజేశ్ కుమార్ తాను పోటీ చేసిన కుతుంబ సీట్లో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత అసెంబ్లీలో పార్టీ పక్ష నేత షకీల్ అహ్మద్.. జేడీయూ అభ్యర్థి దులాల్ చంద్ర గోస్వామి చేతిలో ఓడిపోయారు.

జన్ సురాజ్ పార్టీ నేత హత్య కేసులో ప్రమేయముందనే ఆరోపణలతో జైలుపాలైన అనంత్ సింగ్.. ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సింగ్ సతీమణి వీణాదేవిని ఓడించారు.

విజయ సంకేతం చూపుతున్న లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్

### మహిళలే ఆయువుపట్టు

ఎన్డీయే ప్రభంజనానికి మహిళలే ఆయువుపట్టుగా నిలిచారు. రాష్ట్రంలో పురుషుల కంటే 10శాతం అధికంగా మహిళలు ఓటేశారు. వీరంతా ఎన్డీయేకే పట్టం కట్టినట్లు ఫలితాల సరళినిబట్టి తెలుస్తోంది.

125 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సామాజిక పింఛన్ల పెంపు, ముఖ్యమంత్రి రోజ్‌గార్ యోజన పేరుతో దాదాపు కోటి మంది మహిళల ఖాతాల్లో 10,000 జమ వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయి.

దీంతోపాటు ఆర్జేడీ వస్తే జంగిల్‌రాజ్ మళ్లీ వస్తుందని ప్రధాని మోదీ ప్రచారం చేయడం కలిసివచ్చింది.

ఆశా, అంగన్‌వాడీ జీవికలతోపాటు అసంఘటిత రంగంలో కార్మికులకు స్టైపెండ్ రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఫలితాలనిచ్చింది.

హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ వెనుకబడిపోయింది. ఎన్డీయే కొన్నింటిని అమలు చేయడంతోపాటు మరికొన్నింటిని అమలు చేస్తామని చెప్పిన తర్వాత తేజస్వీ మేలుకున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీని ఆర్జేడీ కార్యకర్తలే నమ్మలేదు.

మద్య నిషేధం కూడా ఎన్డీయేకు కలిసివచ్చింది.

రాష్ట్రంలో దాదాపు 20శాతం దాకా ఉన్న దళితుల ఓట్లను సాధించేందుకు పాస్వాన్, మాంఝీలను ఎన్డీయేలో భాజపా చేర్చుకుంది. అది విజయవంతమైంది.

### గెలిచిన ఎన్డీయే ప్రముఖులు

సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ సిన్హా, ప్రేమ్ కుమార్, మహేశ్వరీ హజారీ, సంజయ్ సారోగీ, మైథిలీ ఠాకుర్.

గెలిచిన మహాగఠ్‌బంధన్ ప్రముఖులు

తేజస్వీ యాదవ్, ఒసామా షాహబ్, సందీప్ సౌరవ్.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం

- మొదటి పేజి తరువాయి

ఘన విజయం సాధించారు. దాదాపు 12 శాతం ఓట్ల ఆధిక్యం లభించింది. ద్వితీయ స్థానంలో భారత రాష్ట్ర సమితి నిలవగా.. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు జరిగింది. మధ్యాహ్నానికే పూర్తి ఫలితం వెల్లడైంది. ఈ ఎన్నికలో నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

### తొలిరౌండ్ నుంచి పై'చేయి'

అధికార కాంగ్రెస్.. పోస్టల్ బ్యాలెట్ రౌండ్ నుంచి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ప్రతి రౌండ్‌కు ఆధిక్యం పెరుగుతూ అందనంత ఎత్తుకు వెళ్లింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో 407 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపునకు ఈసారి 42 టేబుళ్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తారు. 42 టేబుళ్లను ఏర్పాటు చేయడంతో పది రౌండ్లలో లెక్కింపు పూర్తయింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించారు. 101 పోస్టల్ బ్యాలెట్లలో కాంగ్రెస్‌కు 18 ఓట్ల ఆధిక్యం వచ్చింది. తర్వాత ఒకటో నంబరు పోలింగ్ బూత్ నుంచి 42 నంబరు వరకు ఈవీఎంల లెక్కింపు జరిగింది. ఈ బూత్‌లు షేక్‌పేట డివిజన్‌లో ఉన్నాయి. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 47 ఓట్ల ఆధిక్యం వచ్చింది. రెండో రౌండ్‌లో షేక్‌పేటలో మిగిలినవి, ఎర్రగడ్డలోనివి కలిపి మరో 42 ఈవీఎంల లెక్కింపు జరపగా.. ఆధిక్యం 2,995కు పెరిగింది. తర్వాత ప్రతి రౌండ్‌లోనూ కూడా కాంగ్రెస్‌దే పైచేయి అయింది. తుది ఫలితం వెల్లడయ్యేసరికి 24,729 ఓట్ల ఆధిక్యం వచ్చింది. సిటింగ్ స్థానాన్ని భారత రాష్ట్ర సమితి కోల్పోయింది. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని కూడా భారత రాష్ట్ర సమితి ఉప ఎన్నికలో కోల్పోయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం కాంగ్రెస్ బలం రెండుకు చేరింది. భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచి కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న వారిలో దానం నాగేందర్(ఖైరతాబాద్), ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు) ఉన్నారు. వీరి పార్టీ మార్పు అంశం వివాదంలో ఉన్న విషయం తెలిసిందే.

### హోరాహోరీగా సాగిన ప్రచారం

ఉప ఎన్నిక ప్రచారం హోరాహోరీగా సాగింది. అధికార కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భాజపా నువ్వానేనా అన్నట్లు ప్రచారం నిర్వహించాయి. భారీ జనసమీకరణ, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం, పరస్పర ఆరోపణలు, దూషణల నేపథ్యంగా సాగింది. అభివృద్ధి, సంక్షేమం నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. భారత రాష్ట్ర సమితి పదేళ్లు, తమ రెండేళ్ల పాలన చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మెరుపు వ్యూహాలతో ముందుకెళ్లారు. చివరి రెండు రోజులు పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. కిందటి రెండు ఎన్నికల్లో నవీన్‌యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా, ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన సానుభూతి ఓటర్లలో కనిపించింది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం భాజపానే అని ప్రచారం చేసినా...

గత ఎన్నికల్లో పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డి భాజపా నుంచి మరోసారి రంగంలోకి దిగారు. పార్టీ అభ్యర్థిత్వంపై మొదట్లో కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి. దీపక్‌రెడ్డి తరఫున కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రచార బాధ్యతలను తీసుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చివర్లో బండి సంజయ్ కూడా పాల్గొన్నారు. కొంతమంది నాయకులు హాజరుకాలేదు. తమ పార్టీ.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయమని భాజపా నేతలు ప్రచారం చేశారు. కానీ కేవలం 17,061ఓట్లు మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం పరిధిలో దాదాపు 40,552 ఓట్లు వచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే అభ్యర్థికి 25,866 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం డిపాజిట్ గల్లంతైంది.

### ప్రభావం చూపని స్వతంత్రులు

స్వతంత్రులు, ఇతరులు ఈ ఉప ఎన్నికలో ప్రభావం చూపలేకపోయారు. చాలా తక్కువ ఓట్లు వచ్చాయి. ఎన్సీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మహ్మద్ అన్వర్ గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు 24 ఓట్లు వచ్చాయి. ప్రాంతీయ రింగు రోడ్డు కోసం భూసేకరణకు నిరసనగా.. ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ.. ఉద్యోగ నియామకాలు కోరుతూ పలువురు నామినేషన్‌లు వేసినా వారి ప్రభావం ఏమాత్రం కనిపించలేదు.

### పోరాడి ఓడిన భారత రాష్ట్ర సమితి

జూబ్లీహిల్స్‌లో భారత రాష్ట్ర సమితికి మంచి పట్టు ఉంది. ఇది సిటింగ్ స్థానం. 2009లో ఆవిర్భవించిన నియోజకవర్గంలో మొదట కాంగ్రెస్ విజయం సాధించింది. 2014లో తెదేపా తరఫున మాగంటి గోపీనాథ్ విజయం సాధించి భారత రాష్ట్ర సమితిలో చేరారు. తర్వాత 2018, 2023లలో గెలిచి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యం సాధించింది. ఏడు డివిజన్లలో ఐదు భారత రాష్ట్ర సమితి, రెండు ఎంఐఎం గెలిచాయి. ఉప ఎన్నికలో సానుభూతి పవనాలు ఉంటాయని పార్టీ ఆశించింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, భారత రాష్ట్ర సమితి సంప్రదాయ ఓటు, మైనార్టీల ఓట్లు, కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కలిసి వస్తాయని అంచనా వేసింది. ముందస్తు సర్వేల్లో భారత రాష్ట్ర సమితికి తిరుగులేని ఆధిపత్యం ఉందని తేలినట్లు ప్రచారం జరిగింది. నిఘా వర్గాల సర్వేలలోనూ ఇదే వెల్లడైంది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ భారత రాష్ట్ర సమితి గ్రాఫ్ పడిపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున కేటీఆర్ అన్నీ తానై ప్రచార పర్వాన్ని నడిపించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచారానికి దూరంగా ఉండటం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం కొంత లోపంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# శ్రీనగర్ పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు.. ఏడుగురు అధికారులు దుర్మరణం

జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న భారీ పేలుడు పదార్థాలు పోలీస్ స్టేషన్‌లోనే పేలడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఈ దుర్ఘటన జరిగింది.

వివరాల్లోకి వెళితే... ఇటీవల ఓ ఉగ్రవాద ముఠా నుంచి పోలీసులు భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ బృందం సాయంతో పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా అవి పేలిపోయాయి. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ ప్రమాదంలో అక్కడే ఉన్న పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, నయీబ్ తహసీల్దార్ సహా ఇద్దరు రెవెన్యూ అధికారులు అక్కడికక్కడే మృతి చెందారు.గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలోని ఆర్మీ ఆసుపత్రికి, షేర్-ఏ-కశ్మీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్కిమ్స్)కు తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది. ఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారులు నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇటీవల జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన పోస్టర్ల కేసును ఛేదించింది ఇదే నౌగామ్ పోలీస్ స్టేషన్. ఈ దర్యాప్తులోనే వైద్యులు వంటి ఉన్నత విద్యావంతులతో నడుస్తున్న "వైట్ కాలర్ ఉగ్రవాద నెట్‌వర్క్" గుట్టురట్టయింది. ఈ ముఠా నుంచే భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఢిల్లీలో 13 మందిని బలిగొన్న కారు బాంబు పేలుడుకు కూడా ఇదే ముఠా కారణమని దర్యాప్తులో తేలింది. అప్పుడు స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలే ఇప్పుడు ఈ అధికారుల పాలిట మృత్యుపాశంగా మారడం తీవ్ర విషాదాన్ని నింపింది.

# చట్ట ప్రకారమే పనులు చేపట్టండి

- మొదటి పేజి తరువాయి

హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను శుక్రవారం హైకోర్టు హెచ్చరించింది. మంచి చేసి ప్రజల మన్ననలు పొందినప్పుడే అందరూ మీ పనితీరును ఆమోదిస్తారని పేర్కొంది. ఈ క్రమంలో చట్టబద్ధంగా.. పద్ధతి ప్రకారం ముందుకెళ్లాలని తెలిపింది. హైడ్రాకు వ్యతిరేకంగా రోజుకు 10కి తక్కువ కాకుండా వందల పిటిషన్‌లు దాఖలవుతుండటంతో మీ హాజరుకు ఆదేశించాల్సి వచ్చిందని.. మళ్లీ ఇలా పిలిపించే అవకాశం ఇవ్వకుండా విధులు నిర్వహించాలంది. రంగారెడ్డి జిల్లా ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట ట్యాంకు పునరుద్ధరణ పనుల్లో భాగంగా.. ఇతరుల భూముల్లో యథాతథస్థితి కొనసాగించాలన్న ఉత్తర్వులను ఉల్లంఘించడంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ద్వారా విచారణకు హాజరైన హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను ఉద్దేశించి న్యాయమూర్తి ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెరువుల పరిరక్షణకు చర్యలు చేపట్టడం మంచిదేనని అయితే దానికో పద్ధతంటూ ఉందని, చట్టప్రకారం చర్యలు ఉండాలని సూచించారు. కోర్టు ఉత్తర్వులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని, ఆచరణలో ఉల్లంఘన జరుగుతోందన్నారు. కోర్టు ఆదేశాల ప్రాధాన్యమేమిటో తమకు తెలుసని, వాటిని ఉల్లంఘిస్తే ఎలా స్పందించాలో కూడా తెలుసని న్యాయమూర్తి హెచ్చరించారు. ప్రజలు స్థిరాస్తుల్లో పెట్టుబడులు పెడతారని, ఎప్పుడో పంచాయతీలు అనుమతించిన లేఔట్లలో ప్లాట్‌లు తెలిసో తెలియకో కొని ఉంటారన్నారు. భారీ విస్తీర్ణంలో ఉన్నవారు కాకుండా కేవలం 50 నుంచి 100 గజాలు కొనుక్కుని.. చిన్నచిన్న షెల్టర్లు వేసుకుని ఉంటే.. వారాంతాల్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తున్నారన్నారు. ఎఫ్‌టీఎల్‌లో కూడా పట్టా భూములుంటాయని, ఒకవేళ ఉంటే.. వాటిని కొనుగోలు చేయాలని ఇదే హైకోర్టులో మరో న్యాయమూర్తి తేల్చిచెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వాదనలు వినిపిస్తూ ఏప్రిల్‌లో కోర్టు ఆదేశాలు జారీ చేసినా హైడ్రా పనులు కొనసాగించిందన్నారు. పిటిషనర్లకు నోటీసులివ్వకుండా సరస్సు పనులు చేపట్టడంతో భూములు ముంపునకు గురయ్యాయన్నారు. పట్టా భూమా కాదా అని తేల్చడానికి హైడ్రాకు అధికారం లేదన్నారు.

### ప్రజారోగ్యం కోసమే: ఏవీ రంగనాథ్

కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించాలన్న ఉద్దేశమే తమకు లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ న్యాయమూర్తికి విన్నవించారు. కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే పనులను నిలిపివేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. తమ్మిడికుంటలో వైద్య వ్యర్థాలు వేశారని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాటిని తొలగించినట్లు తెలిపారు. ఇదో డంపింగ్ యార్డులా మారుతోందని, వేల మంది నివాసం ఉంటున్నారని, నీటి కాలుష్యం ఏర్పడి పిల్లలు, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. దీంతో కేవలం డంపింగ్‌ను తొలగించామన్నారు. హైడ్రాకు ప్రజల మద్దతు ఉందని, రోజూ వందల మంది తమను ఆశ్రయిస్తున్నారన్నారు. ఎప్పుడో ఇచ్చిన ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్‌ను పిటిషనర్లు సవాలు చేయలేదన్నారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ హైడ్రా చట్టప్రకారమే చర్యలు చేపట్టిందన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేశారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను వైభవంగా నిర్వహిద్దాం

- మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. డిసెంబరు 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'పై చర్చించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించుకోబోతున్నట్లు సీఎం తెలిపారు. డిసెంబరు 8న ప్రజాప్రభుత్వ రెండో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు. 'తెలంగాణ భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. ఈ పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. దార్శనికపత్రంతో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది' అని వివరించారు. శాఖలవారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాఖలవారీగా పాలసీ డాక్యుమెంట్‌లను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేశ్‌రంజన్, డీజీపీ శివధర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మా బాధ్యతను మరింత పెంచింది

- మొదటి పేజి తరువాయి

ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కాంగ్రెస్ ప్రజల మధ్యే ఉందని అన్నారు సీఎం రేవంత్. రాష్ట్రానికి 60 శాతం ఆదాయం నగరం నుంచే ఉందని అన్నారు సీఎం రేవంత్. ప్రజల తీర్పును బాధ్యతగా తీసుకుందామని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి బీజేపీ, బీఆర్ఎస్ సహకరించాలని అన్నారు.

హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని.. క్లీన్ సిటీ కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు సీఎం రేవంత్. ఫేక్ వార్తలు, పెయిడ్ ఆర్టికల్స్ తో ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేశారని.. హైడ్రా, ఈగల్ పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారని అన్నారు సీఎం రేవంత్. నగరంలో కబ్జాలపై ఉక్కుపాదం మోపేందుకే హైడ్రాను తెచ్చామని .. నగరం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయతనాలను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని అన్నారు సీఎం రేవంత్. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు సీఎం రేవంత్.

### కేసీఆర్ క్రియాశీలకంగా లేరు

రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు. అయితే కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని హితవు పలికారు.

వారి తీరు మారకుంటే ప్రజలు ఎలా అంగీకరిస్తారన్న విషయం అర్థం చేసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రుల అభిప్రాయాలను తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## గెలిచినా.. ఓడినా ప్రజల పక్షాన కొట్లాడుతం

- మొదటి పేజి తరువాయి

కష్టాలకోర్చి పనిచేసిన కార్యకర్తలకు ఆయన నమస్సులందించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలని స్థానిక నాయకత్వం ఎంతో శ్రమించిందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్సాహంగా పనిచేశారని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థవంతమైన పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎంతో కష్టపడ్డారని ఆయన ప్రశంసించారు. ఒక విధంగా ఆమె పోరాటమే చేశారని కొనియాడారు. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగా అద్భుతమైన పాత్రను పోషిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలను ప్రధానంగా ఎంచుకొని పోరాడుతున్నామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ఎన్నికల్లో తాము ఎంతో నిజాయతీగా పోరాడామని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని ఆయన అన్నారు. వాటి గురించి తాను మాట్లాడదలుచుకోలేదని అన్నారు. ప్రచారం ముగిసే వరకు ఒక విధంగా, ముగిసిన తర్వాత మరో విధంగా జరిగాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2014 నుంచి 2023 మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ ఒక్క దాంట్లో కూడా గెలవలేదని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు కార్పొరేటర్ సీట్లు మాత్రమే వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

ప్రజా సమస్యలను, ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని రకాలుగా కవ్వించే ప్రయత్నం చేసినా సంయమనం పాటించామని ఆయన వెల్లడించారు. తమ హయాంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం రూ. 5 వేల కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే వరకు శ్రమిద్దామని ఆయన అన్నారు.జాతీయస్థాయిలో చూస్తే బీఆర్ఎస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చిందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్‌కు ఈ ఉప ఎన్నిక ఒక చిన్న ఎదురుదెబ్బ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టినా దీటుగా ఎదుర్కొని మంచి ఓటింగ్ సాధించామని అన్నారు. దొంగ ఓట్ల గురించి తాము స్పష్టమైన ఆధారాలు ఇచ్చామని, పోలింగ్ రోజు కూడా మాగంటి సునీత ఈ వ్యవహారాన్ని బయటపెట్టారని ఆయన గుర్తు చేశారు.

ఫిరాయింపు ఎమ్మెల్యే విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు వెలువరించిందని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో కూడా పదిచోట్ల ఉప ఎన్నికలు రావాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ చాలా కష్టపడిందని, ఇక పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువస్తారేమోనని ఆయన వ్యాఖ్యానించారు. 'ఆర్-ఎస్ బ్రదర్స్ 'పరస్పర సహకారంతో బాగా పనిచేశారని ఎద్దేవా చేశారు. ఈ ఉప ఎన్నికలో అది స్పష్టంగా కనిపించిందని ఆయన అన్నారు.

# ధర్మసాగర్ ఫైస్ అండ్ గ్లోరీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**సి కె న్యూస్ నవంబర్ 14 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** స్థానిక ధర్మసాగర్ ఫ్రైస్ అండ్ గ్లోరీ పాఠశాల కరస్పాండెంట్, ప్రధాన చార్యులు బాల ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బాల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు, బాల ప్రకాష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ , మోతిలాల్ నెహ్రూ , స్వరూప రాణి ముద్దుల తనయుడు జవహర్లాల్ నెహ్రూ ఇతడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, అలహాబాద్ లో 1889 సంవత్సరం నవంబర్ 14న జన్మించాడు.మన భారత దేశ మంతట ప్రతి సంవత్సరం నవంబర్ 14న జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారు.నెహ్రూ మన భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి, భారత దేశంలోని పౌరులందరూ విద్యవంతులు కావాలని, నిర్బంధ విద్య వద్దని, ప్రాథమిక విద్య విధానం అవసరమని ,భారతదేశమంతటా విద్యను అందుబాటులోనికి తీసుకొని వచ్చినాడు . , భారతదేశంలో పంచవర్ష ప్రణాళికను ప్రవేశపెట్టినాడు.ఇతడు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నడిపినాడు,జైలు జీవితం కూడా గడిపినాడు, దేశ ప్రజల కోసం నిరంతరం ఆలోచన చేసే వాడు నేటి బాలలే రేపటి పౌరులు బాలేలే ఈ దేశ భవిష్యత్తు అని నమ్మేవాడు నెహ్రూకు బాలలన్న, గులాబీ పువ్వులన్న, ఎంతో ఇష్టం విద్యార్థులందరూ నెహ్రూను ఆదర్శంగా తీసుకొని అతని బాటలో నడవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పాఠశాలకు మిక్సీ, క్రీడా దుస్తులు వితరణ



**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం,నవంబర్ 14, సీకే న్యూస్.**
తను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు, వంట ఏజెన్సీ వారికి ఉపయోగపడే వస్తువులను బాలల దినోత్సవం సందర్భంగా వితరణగా అందించిన ఆ ఉపాధ్యాయురాలిని ప్రధానోపాధ్యాయులు,సహచర ఉపాధ్యాయ బృందం మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సభ్యులు ఆ ఉపాధ్యాయురాలిని అభినందించారు.వివరాలు.... మండలం నందలి జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఒకటవ తరగతి నుంచి 10 వతరగతి విద్యార్థులు 185 మందికి వంట ఏజెన్సీ సభ్యులు మధ్యాహ్నభోజనం చేస్తున్నారు. నేపథ్యంలో కొన్ని రోజులుగా వంట చేస్తున్నవారి అవసరాలను గుర్తించి ఆ పాఠశాల గణిత శాస్త్రం ఉపాధ్యాయిని ఆర్.రమ వంట ఏజెన్సీ వారి సౌకర్యం కోసం మిక్సీని శుక్రవారం అందించారు.అదేవిధంగా క్రీడల పట్ల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపుతుండడంతో 16 మందికి కబడ్డీ దుస్తులు పంపిణీ చేశారు.దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయశేఖర్, క్రీడా ఉపాధ్యాయులు సురేష్, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సభ్యులు బుజ్జమ్మ, లక్ష్మమ్మ, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు కలసి గణిత శాస్త్రం ఉపాధ్యాయురాలు ఆర్.రమకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చాచా నెహ్రూ ఆశయాలను నెరవేర్చండి



**పలమనేరు నవంబర్ 14 సీకే న్యూస్.** నవంబర్ 14 బాలల దినోత్సవం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు.

ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని పలమనేర్ పట్టణంలో గుడియాత్తం రోడ్ లో గల ఎస్సీ బాలుర వసతి గృహమునందు, పలమనేరు సామాజిక సేవా కార్యకర్త పగడాల మధుమోహన్రావు బాలల దినోత్సవం ను పురస్కరించుకుని బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలంటే పండిట్ జవహర్లాల్ నెహ్రూకు అమితమైన ఇష్టమని, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఈ హాస్టల్లో ఈ చిన్న సేవా కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆశయాలను అందరూ అందిపుచ్చుకోవాలని పిల్లలు బాగా చదివి మంచి వృద్ధిలోకి రావాలని నెహ్రూ కలల కన్నా సమాజాన్ని నిర్మించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హాస్టల్ పిల్లలు, హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి సామాజిక సేవ కార్యకర్త పాల్గొన్నారు

# కలిసి నిలిచిన కాంగ్రెస్ కుటుంబం మల్లేశ్ కుటుంబానికి 1,04,000 సహాయం అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు బత్తిని మల్లేశ్ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మనల్ని శాశ్వతంగా విడిచిపెట్టడం మనందరికీ ఎంతో బాధాకరం. ప్రస్తుతం వారి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది...

వారి ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు కోసం మనందరం కలసి అండగా నిలుద్దాం అనే భావంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వాట్సాప్ గ్రూప్‌లో తెలియజేయగానే, మన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు. అందరి సహకారంతో 1,04,000 (ఒక లక్ష నాలుగు వేల రూపాయలు) మొత్తాన్ని ఈరోజు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది...

ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మాట్లాడుతూ మన కాంగ్రెస్ కుటుంబం చూపించిన ఈ మానవతా విలువలు నిజంగా అభినందనీయమైనవి. ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్త ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటే మనం ఎల్లప్పుడూ కలసి వారికి అండగా నిలబడుతున్నాం...ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఐక్యంగా నడుచుకోవాలని కోరుకుంటూ%ౌ%బత్తిని మల్లేశ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం...

ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, %ూజా% చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి, %దీజ% సెల్ మండల అధ్యక్షులు కట్టేకోల హనుమంతు, %ాదీజ% సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మత్స్యపారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, %దీజ% సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,పట్టణ ఉపాధ్యక్షులు ఉగ్గె నరేష్,%ాదీజ% సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్,ప్రధాన కార్యదర్శి యాస మురళి,%చీూఖ×% జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,%చీూఖ×% పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రంగ స్వప్న%-%స్వామి,పైల్ల దామోదర్ రెడ్డి,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్లు దిగోజు శ్రీనివాస చారి,కొంగరి పరుషరాములు,మాజీ వార్డు సభ్యులు కోరే మల్లేశ్, కానుకుంట్ల యాదగిరి, ఎలిమినేటి మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టేకోల అబ్బసాయిలు, జన్నాయికోడె యుగంధర్,ఎనుగు రాజిరెడ్డి, ఎండీ జహంగీర్,మోలుగురి సత్యనారాయణ,రాగటి సత్యనారాయణ,ఎండీ మజీద్,వెలమకన్నె స్వామి, దిగోజు రమేష్ చారి, తవిటి రాజు,బద్దుల వెంకన్న,కొంగరి విద్యాసాగర్,గట్టు శేఖర్, రాగటి శ్రీశైలం,లోడి రాజు, గడ్డం హరీష్,దిగోజు సురేంద్ర చారి, సురారం శ్రీకాంత్, గట్టు రాజు, కోరే మహేష్, రాచమల్ల ప్రసాద్, కోల ముకేశ్,కోరే హరీష్, గట్టు అజయ్, నాగం సందీప్, చేపూరి సోమేశ్వర్ సాయి,చందు తదితరులు పాల్గొన్నారు...

# సీనియర్ ఆటో కార్మికుడి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకుల అందజేత

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామిఆటో యూనియన్ వ్యవస్థాపక సభ్యుడు బత్తిని మల్లేష్ గౌడ్ మృతి చెందడం జరిగింది ఈరోజు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆటో యూనియన్ తరపున 10,000 రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు అందజేయడం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కదిరే దశరథ ప్రధాన కార్యదర్శి ఎలగందుల విజయ్ మరియు ఆటో కార్మికులు గట్టు శేఖర్, ఎండి షానూర్ కదిరే ఎల్ల స్వామి శిగ మల్లేష్ గట్టు శాంతి కుమార్ గడ్డం వెంకన్న మన్నూరు కార్తీక్ జోరుక శ్రీను



కానుకుంట్ల మహేష్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి.



● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 14,** భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ ) సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు.

ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు

# పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థులకు బెంచీలు ఐడెంటి కార్డ్స్ టై బెల్టు అందజేసిన దాతలు

## ఏనుగు మమత కరుణాకర్ రెడ్డి , సామ లలిత,నల్లారెడ్డి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఎం,పీ,పీ, ఎస్సీ కాలనీ పల్లెర్ల పాఠశాల నందు పిటిఎం( పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ )సమావేశం పాఠశాల, హెచ్ఎం, జే శంకర్ టీచర్ %జు% ,రజిత ,గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అతిథిగా జడ్పీహెచ్ఎస్ ,పల్లెర్ల జి,హెచ్,ఎం, సి, శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని అని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపైన శ్రద్ధ చూపాలని వారిని ఎల్లప్పుడూ శ్రద్ధగా చదివించాలని కోరారు ,ఏ, ఏ, పి, సి, చైర్మన్ మాధవి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని బాలల దినోత్సవం ను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది పాఠశాలకు 10 బెంచీలు అందజేసిన దాత ,ఏనుగు కర్ణాకర్ రెడ్డి, గారు టై, బెల్టులు ఐడెంటి కార్డులు, అందజేసిన దాత, సామ నల్లారెడ్డి, గార్లను పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు ,ఏఏపిసి, కమిటీ మరియు విద్యార్థుల



తల్లిదండ్రులు సమిష్టిగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఏనుగు దశరథ రెడ్డి, జమ్ముల కృష్ణారెడ్డి, వెంకన్న,మేడి నాగేష్ , సహదేవ, నాగేష్, మల్లేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల విస్తృత స్థాయి సమావేశం.



**సి కె న్యూస్ నవంబర్ 14 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** మండల కార్యదర్శి సిపతి వినయ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ హాజరయ్యారు.

సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు.

ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భూమి దాదాపు 5 నర ఎకరాలు భూమి ఉండగా ఎకరం నర, భూమి కబ్జాకు గురై ఉంది.దీనిపై ప్రభుత్వ యంత్రాంగం అధికారులు స్థానిక ఎమ్మార్వో దృష్టి సారించి

కబ్జాక గురైన భూమిని వెంటనే రికవరీ చేసి పూర్తిస్థాయిలో కాంపౌండ్ వాల్ నిర్మించాలి.

గతంలో ధర్మసాగర్ మండలం వెల్కుర్తి గ్రామంలో సైనిక్ స్కూల్ కోసం భూమిని కేటాయించడం జరిగింది. అప్రూవల్ కూడా రావడం జరిగింది. కానీ గత ప్రభుత్వం ఎల్కుర్తిలో నిర్మాణం కావాల్సిన సైనిక్ స్కూల్ ని ఉద్దేశపూర్వకంగా హైదరాబాద్ కంటోన్మెంట్ కి తరలించడం జరిగింది.

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టి సారించి తిరిగి సైనిక్ స్కూల్ ని ఎల్కుర్తికి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం.

ధర్మసాగర్ మండల కేంద్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు

జిల్లా కేంద్రానికి వచ్చి చదువుకోడానికి ఇబ్బంది పడుతున్నారు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకత ఉన్నది దీన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.తదనంతరంఈ సమావేశంలో గత కార్యక్రమాల సమీక్ష జరిగింది.భవిష్యత్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా

ఈ క్రింది అంశాలు తీర్మానించడం జరిగింది.

ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన కబ్జాకు గురైన భూమిని ఎమ్మార్వో రికవరీ చేసి పూర్తిస్థాయిలో కాంపౌండ్ వాల్ నిర్మించాలి.ధర్మసాగర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సాంక్షన్ చేయాలి.కంటోన్మెంట్ కు తరలించిన సైనిక్ స్కూల్ ని తిరిగి ఎల్కుర్తిలో గ్రామం లో వెంటనే ఏర్పాటు చేయాలి.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.శిథిలవస్థలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను కూల్చి నూతన భవనాలు నిర్మించాలి.

పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి.

విద్యాహక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి.

ఫిట్నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను సీట్ చేయాలి . రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్.ప్రభుత్వం ఫీజుబకాయలు పూర్తిగా విడుదల చేయాలి.కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలికొత్తగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు ఇవ్వకూడదు.

విద్యార్థి సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డు హేమంత్, మండల ఉపాధ్యక్షులు సాహిల్, రితీష్, మండల సహాయ కార్యదర్శి సాయి ఈశ్వర్ సాత్విక్ మండల నాయకులు విశాల్, తరుణ్, రిత్విక్, విగ్నేష్, రాజు, సురేష్, లతోపాటు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడియారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**నవంబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో జవాహర్ లాల్ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటలు, పాటలు, చిత్రలేఖనము వంటి అంశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు మాట్లాడుతూ నెహ్రూకి బాలబాలికలు అంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజుని ప్రతి ఏటా బాలల దినోత్సవముగా అన్ని పాఠశాలల్లో జరుపుకుంటారని పేర్కొన్నారు. స్థానిక గ్రామస్తుడైన చాకలి రామయంపేట శంకర్ పాఠశాలలోని బాలబాలికలకు అరటి పండ్లను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు వసంత, అమరేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు,



# అటవీ సంరక్షణ అందరి బాధ్యత....

- గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం.
- జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 14,** అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయం తో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు.

జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాల పై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు.

ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు 2000 రూ వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాల కు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఎకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు.

ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు.

జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ
అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై యుద్ధం జన సంద్రంలా చైతన్యం ముగింపు ర్యాలీ...

## లక్ష్మిదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 14,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 వ తేదీ నుండి నవంబర్ 14 వరకు నెల రోజుల పాటు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ముగిస్తూ కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో స్థానికులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిదులు, పుర ప్రముఖులు తదితరులు బారీ సంఖ్య లో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా నిర్వహించిన చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం అవగాహనా కార్యక్రమాల ముగింపు సభ జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా జడ్జి పాటిల్ వసంత్,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు పాల్గొన్నారు. ఈ నెల రోజుల ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షించడం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు, కళాశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు,ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులను ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేశారు. ఈ ముగింపు సభలో సుమారుగా 5000 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరికీ ఆయా స్కూల్లు, కళాశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి అలరించారు. చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం ముగింపు సభలో ముందుగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని,ఇది సామాజిక రుగ్మత అని,దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రి గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం తరఫున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను,అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క ఆవశ్యకతను వివరించారు. నెల రోజుల పాటు ఎస్పీ సారధ్యలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను, విద్యార్థులను అభినందించారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని, ఇది సామాజిక,ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు.డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం (విద్య, వైద్యం, సంక్షేమం) చురుగ్గా పాల్గొనాలని నొక్కి చెప్పారు.జిల్లాలోని విద్యా సంస్థలు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు,నేరస్తులకు విధించే శిక్షలు న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు.డ్రగ్స్ తయారీ,సరఫరా,విక్రయం వాడకం అనేది క్షమించరాని నేరం అని నొక్కి చెప్పారు.ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు,భారీ జరిమానాలు ఉంటాయని యువతకు సూచించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు, ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులతో పాటు జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్,అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా రవాణాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్,చంద్రభాను,రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 15**
రఘునాధపాలెం మండలంలో పర్యటించి శుక్రవారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపనలు చేశారు. మంత్రి ఈ సందర్భంగా మండలంలోని ఈర్లపూడి గ్రామం ఎస్సి కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు, పంగిడి గ్రామం ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి శంఖుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి, గ్రామస్థులతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆరాతీశారు. ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపు పై కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంకనూ ఎన్ని ఎక్స్టెన్షన్ స్తంభాలు అవసరముంది నివేదిక సమర్పించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులకు ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.
ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.




**సి.కే న్యూస్ నవంబర్ 14 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ సౌజన్యంతో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభాపాట పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో, లైన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ అధ్యక్షులు లక్ష్మీ మనోహర స్వామి మాట్లాడుతూ, పాఠశాల అనేది సమాజానికి ప్రతిరూపం సమాజంలో జరిగే ప్రతి కృత్యం ప్రత్యక్షంగా పరోక్షంగా పాఠశాలతో అనుసంధానం అవుతుంది .ఈ పాఠశాల పూర్వ విద్యార్థుల %శీ% గా, ఈరోజు ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం మాకు చాలా ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో హరి నిమిత్త, అంజద్ వకృతం పోటీలో కార్తీక్, మనోజ్, మధుప్రియ ,గణితం క్విజ్ లో రిత్విక బృందం, సైన్స్ క్విజ్ లో బాల మనీ బృందం లకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు .క్లబ్ సభ్యులు డాక్టర్ స్వామి పాఠశాల అభివృద్ధి కోసం 2000 రూపాయలు వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత ,సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా పాల్ రాజ్ జయంతి వేడుకలు...

- విజయవంతమైన మెడికల్ క్యాంపు...
- 250 మందికి పరీక్షలు ,మందులు అందజేత...
- క్యాంపులో పాల్గొన్న నేతాజీ,రాధా హాస్పిటల్స్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 14,**పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్,వేమూరు మాజీ శాసనసభ్యులు దివంగత డాక్టర్ సతీష్ పాల్ రాజ్ 80 వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు క్రాంతి విద్యాలయం డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్ రాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్రాంతి విద్యాలయంలో నేతాజీ హాస్పిటల్, రాధా హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు నందు ఎముకల వైద్యులు డాక్టర్ హేమంత్, లాప్రోస్కోపిక్ సర్జన్ జి.శ్రీనివాస్ , స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ అలీనా శాంతి రోగులను పరీక్షించారు. నేతాజీ హాస్పిటల్ వారు ఉచితంగా షుగర్, 2500/- విలువ కలిగిన ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. రాధా హాస్పిటల్స్ వారు ఈసీజీ ,రక్త పరీక్షలు ఉచితంగా అందించారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా వారందరికీ టానిక్స్ ,మందులు ఉచితముగా అందించారు యస్.యస్. ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత మాట్లాడుతూ క్రాంతి విద్యాలయం చదువులతో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సోమశేఖర్ ,వెంకటరెడ్డి, నరసారెడ్డి, జిందా ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, క్రాంతి విద్యాలయం అధ్యాపక బృందం ,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం..

- విజయం సాధించడం పట్ల భద్రాచలం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 14,** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనమైన విజయం పట్ల టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక తాత గుడి సెంటర్ నందు టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం హర్షించదగ్గ విషయమని, ఈ విజయం ప్రజా విజయమని, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడిన ఈరోజు జూబ్లీహిల్స్ ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడ్డారని, 25 వేల మెజారిటీ ఇచ్చి నవీన్ యాదవ్ ని జూబ్లీహిల్స్ ప్రజలు దీవించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే గెలుపు పునరావృతం అవుతుందని ఆయన మాట్లాడారు.

ఈ గెలుపు సంబరాలలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి , ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ , మైనార్టీ నాయకులు మహమ్మద్ జిందా, సేవాదళ్ మండలాధ్యక్షులు అశోక్ , అర్జీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ , ఐఎన్టియుసి నాయకులు మాగాపు రాజు , రాగం సుధాకర్, గౌతమ్, సాయిబాబా, సునీల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :సరస్వతీ విద్యాలయం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు

అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తౌర్రవిష్ణు గారు మాట్లాడుతూ చదువుతోపాటు పెద్దలపట్ల వినయంగా నడుచుకోవాలని చిన్నారులకు చెప్పారు నేటి బాలలే రేపటి పౌరులని దేశ అభివృద్ధి నేటి బాలలపై ఆధారపడి ఉందని అన్నారు

అలాగే పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నరసయ్య గారు మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనదని నెహ్రూ యొక్క సూక్తులను పిల్లలకు విద్య యొక్క గొప్పతనాన్ని తెలియచేశారు ప్రతి ఒక్క చిన్నారులు జీవితంలో గొప్పగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని పిల్లలకు బోధించారు

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య ,చెరుకు విష్ణు, సుధాకర్, యాసిన్ ,లలిత, సంతోష, మహేశ్వరి ,సంధ్య, మాధవి ,కృష్ణవేణి, గంగ, లక్ష్మి ,రేణుక ,లావణ్య లు పాల్గొన్నారు

## ఓటుతో బుద్ధి చెప్పిన జూబ్లీహిల్స్ ప్రజలు.

- ఎమ్మెల్యే ఆదేశం మేరకు.
- విజయోత్సవ సంబరాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమక్షంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల కార్యకర్తలు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.

## ఈ గెలుపు ప్రజల గెలుపు

- కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ
- రేవంతన్న పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు..



**నవంబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట**

కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు నిర్వహించిన శ్రేణులు%ొ%టపాసులు కాల్చి మిఠాయిలు పంచిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన అభివృదద్ధికి%ొ%.కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు తీర్పు ఇచ్చినందుకు ధన్యవాదాలు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీ తో గెలుపొందడం పట్ల చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో చేగుంట గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు టపాసులు కాల్చి%ొ%ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు..ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని అన్నారు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ కే.టి స్కూల్ లో నెహ్రూ జయంతి వేడుకలు...

- నేటి బాలలే రేపటి పౌరులు..
- భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్14,**భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి ఎస్ ఆర్ కె టి స్కూల్ మేదరబస్తి లో నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా పండుగ వాతావరణం లో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి శుభాకాంక్షలు తెలియచేసినారు . నేను ఏలకుర్తి గ్రామంలో 1979లో 10వ తరగతి చదువుకున్నానని అనేక కష్టాలు అనుభవిస్తూ సైకిల్ షాపులో కూలి పనిచేయడం జరిగింది. ఎన్ని కష్టాలు పడ్డ చదువు ఉంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని ఎస్ ఆర్ కే టి స్కూల్ యాజమాన్యం క్వాలిఫై టీచర్ లతొ మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు విద్యార్థుల ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఎన్ని కష్టా నష్టాలు వచ్చిన చదువును విడిచిపెట్ట వద్దని ఎస్సార్ కే.టి స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా చదువు నేర్పిస్తున్నారని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించిన మెజిస్ట్రేట్ మెండు రాజమౌళి . మెజిస్ట్రేట్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు షీల్డ్ లు బహుమతులు అందజేశారు. అనంతరం స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమౌళిని ఘనంగా శాలువాతో సన్మానించిన ఎస్ ఆర్ కె టి స్కూల్ యాజమాన్యం. ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ స్వర్ణ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు విద్యా అందిస్తున్నామని మంచి క్యాంపస్ ఉన్నది. మంచి టీచర్స్ తో విద్యాబోధన చేస్తున్నాం ముందుముందు రోజులలో ఇంక ఎస్ ఆర్ కె టి స్కూల్ అభివృద్ధి చెందుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటరామరాజు జి హెచ్ రామ్ ప్రిన్సిపాల్ టి స్వర్ణ వైస్ ప్రిన్సిపాల్ సోలోమన్ పి ఈ టి జగన్ బిసి జిల్లా అధ్యక్షులు అంకిలేడు ప్రసాద్ స్కూల్ టీచర్లు విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 14,** కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ .10,000/- జరిమానా విధిస్తూ శు క్రవారం తీర్పు చెప్పారు. 2021 నవంబరు 26న అర్ధరాత్రి పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ హరిబాబు కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ లు స్టేషన్ లో విధి నిర్వహణలో ఉండగా , పాల్వంచ ఇందిరా కాలనీకి చెందిన కళానిధి ప్రేమ్ సింగ్ అని అతను అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించి సబ్ ఇన్స్పెక్టర్ రూమ్ యొక్క టేబుల్ పై ఉన్న అద్దాలను పగులగొట్టి , అందరిని బూతులు తిట్టిచుండ గా, డ్యూటీలో ఉన్న ఆ ఇద్దరు వెళ్లి అతనిని అడ్డుకోగా వారిపై అతని చేతిలో ఉన్న కత్తితో దాడి చేయ ప్రయత్నం చేసినాడు మరియు రూమ్ డోరు కు ఉన్న అద్దంను జిరాక్స్ మిషన్ను రెండు కుర్చీలను పగలగొట్టి పాడు చేసినాడు. పక్కనే ఉన్న సెక్టార్ టు ఎస్సై రూమ్ లోనికి ప్రవేశించి కబోర్డును పగలగొట్టి డోర్ పీకి వేసినాడు. స్టేషన్లోని పెద్ద అద్దం పగల గొట్టాడు. రికార్డు రూమ్ లోకి వెళ్లి ఫైల్స్ ఉన్న బీరువా అద్దాలను రూమ్ డోర్ కు ఉన్న అద్దాలన్నింటినీ పగలగొట్టాడు. అడ్డుకోబోయిన హెడ్ కానిస్టేబుల్ హరిబాబును తన చేతిలో ఉన్న తల్వార్ కత్తితో రెండుసార్లు తన కడుపులో పోవడానికి ప్రయత్నించగా తృటిలో తప్పించుకున్నాడని మూడో సారి హత్యా ప్రయత్నం చేయగా హరి బాబు కు ఎడమ చేయి పైన బాగానే తీవ్ర గాయం అయినదని తన తో డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ కృష్ణ ప్రసాదు తో కలిసి కళానిధి ప్రేమ్ సింగ్ ను బంధించి అప్పటి ఎస్.హెచ్.ఓ. కు తెలియజేశారని అట్టి కళానిధి ప్రేమ్ సింగ్ పై చర్య తీసుకోవాలని అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించిన అనంతరం కళానిధి ప్రేమ్ సింగ్ పై నేరం ఋజువు కాగా, సెక్షన్ 307 ఐ.పి.సి. ద్వారా ఐదు సం.లు రూ.5,000/- ల జరిమానా, 427 ఐ . పి.సి.ద్వారా సం. 3 లు రూ.2,000/- ల జరిమానా, సెక్షన్ 3 డివియేషన్స్ ఆఫ్ డామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ ద్వారా రెండు సంవత్సరంల జైలు శిక్ష , రూ.3,000/- ల జరిమానా విధిస్తూ , అన్ని శిక్షలు ఏక కాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య , లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జరుపుల రవి లు సహకరించారు...

## కీర్తిశేషులు ఎల్లంకి ఐలమ్మ దశదినకర్మకు హాజరైన ప్రముఖులు.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రముఖ ఛానల్ రిపోర్టర్ ఎల్లంకి రాజు వారి తల్లిగారు అనారోగ్యం వలన ఇటీవల పరమపదించినారు ఈరోజు కీర్తిశేషులు వెల్లంకి ఐలమ్మ దశదినకర్మ వారి స్వగ్రామంలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి బంధువులు మండల నాయకులు ప్రముఖులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.

## పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ గారి 136 వ జయంతి వేడుకలు

- ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు

**సి కె న్యూస్ ప్రతినిధి:**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ గారి 136 వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు హాజరై నివాళులు అర్పించి అనంతరం జవాహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని దేశ నిర్మాణంలో అలుపెరగని శ్రామికుడు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపిన గొప్ప ముందుచూపు ఉన్న నాయకుడు జవహర్లాలని ఆయన సేవలను స్మరించుకుంటూ వారి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో వీరితో పాటు శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కమర్తపు మురళి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, నూకారపు వేంకటేశ్వరరావు, ఫరీద్ ఖాద్రి,ఆలే సాయికిరణ్, చల్లా ప్రతిభారెడ్డి, జహీర్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఓటుతో బుద్ధి చెప్పిన జూబ్లీహిల్స్ ప్రజలు.

- ఎమ్మెల్యే ఆదేశం మేరకు.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.
- మొగిలిపాక గ్రామంలో విజయోత్సవ సంబరాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుల సారధ్యంలో గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన సందర్భంగా మొగిలిపాకలో విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.

## ధర్మసాగర్ లో. డా.అందెశ్రీకి ఘన నివాళి



**సికే న్యూస్ నవంబర్ 14 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రజా కవి, తెలంగాణ స్వరాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీకి గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

స్థానిక ప్రజలు, యువత, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటం వద్ద రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, కోవత్తులు వెలిగిస్తూ మహానుభావుని స్మరించారు. తెలంగాణ ఆత్మను ప్రతిధ్వనింపజేసిన ప్రజా కవికి గ్రామ ప్రజలు అందించిన గౌరవం హృదయాలను హత్తుకుంది.

కార్యక్రమంలో కొలిపాక రవీందర్, రచయిత విముక్తి, మానుక సదానందం, ఏనుట్ల శివ, వేంగళ యాదగిరి ,యాట శ్రీనివాస్, మేడబోయిన పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ బీజేపీ విజయం

- ఖమ్మంలో కమలనాథుల సంబరాలు!
- కేంద్ర పథకాలే విజయానికి కీలకం
- బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు




**సి కె న్యూస్ ప్రతినిధి:**
బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘన విజయం సాధించడంతో ఖమ్మం నగరంలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జడ్పీ సెంటర్ వద్ద గుమికూడి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉద్వేగభరిత హర్షధ్వానాలు, బాణాసంచా పేలుళ్లతో సందడి చేస్తూ కమలనాథులు తమ ఆనందాన్ని పంచుకున్నారు.
జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నగరంలోని జడ్పీ సెంటర్ వద్ద కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరి ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యువకులు, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా పేల్చుతూ తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఖమ్మం జిల్లా కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని, ఈ స్ఫూర్తితో స్థానిక స్థాయిలో పార్టీ మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కోశాధికారి దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ, దేశ ప్రజలు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పే తప్పుడు నినాదాలను నమ్మడం లేదని స్పష్టం చేశారు. ఓటు దోపిడీ అంటూ చేసే అబద్ధపు ప్రచారాలు, భయపెట్టే వ్యాఖ్యలు ఎక్కడా పనిచేయడం లేదని అన్నారు. అభివృద్ధిని చూసిన ప్రజలు నిలకడగా భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తున్నారని, బీహార్ ఫలితాలు మరోసారి ప్రజల నిర్ణయం ఏ దిశగా ఉందో స్పష్టం చేశాయని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ఎన్నికలోనూ పార్టీ బలం పెరుగుతూనే ఉందని, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల దాకా ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల స్పందన స్పష్టమవుతోందని తెలిపారు.
బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, బీహార్ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి పై పూర్తి నమ్మకం ఉంచారని పేర్కొన్నారు. ఉజ్వల, జనధన్, ఆయుష్మాన్, స్వచ్ఛ భారత్, పీఎం గ్రామసడక్ వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ఈ గొప్ప విజయానికి కారణమని ఆయన అన్నారు. అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు, పారదర్శక పాలన, సమర్థవంతమైన అమలు వ్యవస్థ కారణంగానే ప్రజలు భారతీయ జనతా పార్టీని వరుసగా ఆశీర్వదిస్తున్నారని కార్యకర్తలు పేర్కొన్నారు.
ఈ విజయోత్సవ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బండారు నరేష్, రవి రాథోడ్, కార్యదర్శులు రజిని రెడ్డి, మంద సరస్వతి, డోకుపర్తి రవీందర్, సురేష్, బోయినపల్లి రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, మణి, కొణతం లక్ష్మీనారాయణ, పమ్మి అనిత, గడిల నరేష్, గుత్తా వంశి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం కే కృష్ణయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగినది. కౌన్సిల్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పరోక్షంగా వారి బలవన్మరణాలకు బాధ్యత వహించాలని అన్నారు నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమం వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచన మేరకు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేసుకుందామని ఈ నెలాఖరులోగా రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు మంజూరు చేస్తామని బకాయిలు ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. రిటైర్డ్ వెతలను ప్రభుత్వం అర్థం చేసుకొని పెండింగ్లో ఉన్న జిపిఎఫ్. గ్రాచుటీ. సరెండర్ లీవ్. కమ్యూటేషన్. తదితర ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయకపోతే ఈనెల చివరిలోగా ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ప్రత్యక్ష కార్యచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మైసా నాగయ్య కౌన్సిల్కు ఎన్నికల అధికారిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల ఏ విధంగా వ్యవహరించిందో అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపర చేస్తూ ఉద్యోగ పెన్షన్ల అందరిని ఆవేదనకు గురి చేస్తున్నదని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య కౌన్సిల్ సందర్భంగా గత మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను కౌన్సిల్ సభ్యులంతా చర్చించి ఆమోదించారు. కౌన్సిల్ సమావేశంలో జిల్లాలోని 14 యూనిట్ల బాధ్యులు జిల్లా కమిటీ సభ్యులు పి సాంబశివరావు రఘుపతి రెడ్డి కాజా మొయినుద్దీన్. రైతులు పాల్గొన్నారు. జిల్లాలోని వైరా కల్లాడ సత్తుపల్లి ఏన్కూరు కల్లూరు పెనుబల్లి మధిర ఎర్రుపాలెం కూసుమంచి నేలకొండపల్లి తదితర మండల శాఖ బాధ్యులు ఈ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

**సి కె న్యూస్ ప్రతినిధి:** జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సంబురాలు నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి,వారి గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు దయవాదాలు తెలిపినారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను ఆశీర్వదించిన జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపినారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,తేజావత్ హుస్సేన్,చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, నగర ఓబీసీ సెల్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, భూక్యా సురేష్ నాయక్,ఫజల్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,



గజ్జి సూర్యనారాయణ, కిలారి అనిల్ కుమార్, జెర్రిపోతుల అంజనీ కుమార్,దుర్గ, పాషా, పండు, చల్లా ప్రతిభారెడ్డి, సుకన్య, అన్నపూర్ణ, సమీరా, సుగుణ, ఉదయ్, బిక్షపతి రాథోడ్, శ్రీధర్, రజీ భాయ్, జహీర్, గద్దం వెంకటయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించమని అడగటమే నేరమా?

- రైతు ప్రజా సంఘాల నాయకులపై కాంగ్రెస్ రేవంత్ సర్కార్ పెట్టిన అక్రమ కేసులను బే షరతుగా ఎత్తివేయాలి
- అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గం




**సి కె న్యూస్ ప్రతినిధి**
అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రకృతి అతివృష్టి మొంద తుఫాను వల్ల నష్టపోయిన అన్ని రకాల పంటలను జిల్లా వ్యాప్తంగా సర్వేలు చేసి నష్టపరిహారం చెల్లించాలని సీసీఐ ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను కొనుగోలు చేయాలని మధ్య దళారీల దోపిడి అరికట్టాలని నిన్న ది 13 తారీకున ఖమ్మం కలెక్టరేట్ ముందు రైతులతో ప్రదర్శ ధర్నా కార్యక్రమానికి నాయకత్వం వహించిన అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఆవులూరి మదన్న బజ్జూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ కోలా లక్ష్మీనారాయణ గొర్రెపాటి రమేష్ ఎస్ కే సుభాని లపై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించింది జిల్లా వ్యాప్తంగా పత్తి వరి మిర్చి మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతిని మార్కెట్లో కొనే పరిస్థితి లేక రైతాంగం మొత్తం తీవ్ర ఆవేదనకు గురి అయ్యి ఆదుకునే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడింది భవిష్యత్తులో పరిస్థితి ఇలాగనే కొనసాగితే బ్రతుకుతెరువు కోసం పట్టణాలకు అన్ని వర్గాల ప్రజలు వలస బాట పట్టవలసి వస్తుందని రైతాంగ పరిస్థితి ఇంత దీనస్థితిలో ఉంటే జిల్లాలో ముగ్గురు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఉండి కూడా కనీసం నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో నష్టపోయిన పంటలను సమగ్ర సర్వే చేయడంలో గిట్టుబాటు ధర చెల్లించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ పరిస్థితిని రైతాంగ సమస్యలను జిల్లా కలెక్టర్ కి వేడుకొని విన్నవించుకోవటానికి వెళ్లిన నాయకులపై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసులు పెట్టడం ఎంతవరకు సరి అయిందని ఈ జిల్లా ప్రజానీకానికి రైతులకు అన్ని వర్గాల ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వానికి వాదులు అన్ని రైతు సంఘాల నాయ కులుముక్తకంఠంతో ఖండించాలని తెలియజేస్తున్నాం అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరివెంకటరామిరెడ్డి వై ప్రకాష్ ఎస్కే కాసిం సుదర్శన్ నాగయ్య రామస్వామి మురళి ఉప్పలయ్య అప్పారావు వీరస్వామి బడే సురేష్ పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# స్మైల్ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**పి డి యస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల దగ్గర స్మైల్ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ దిష్టిబొమ్మ దగ్ధం...**

**సి కె న్యూస్ ప్రతినిధి:** పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ పై భౌతిక దాడి చేసి, దూషించిన స్మైలీ డి.జీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ చర్యను ఖండిస్తూ పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోవి ఆధ్వర్యంలో యస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల దగ్గర దిష్టిబొమ్మ దాహనం చేయడం జరిగింది నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్
మాట్లాడుతూ.పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లపై అనగా 12.11.2025 అనగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కుమ్మరపల్లి పరిధిలో డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో జరగబోయే పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ప్రచార నిమిత్తం స్మైలీ డి.జీ స్కూలుకు వెళ్ళిన %ూణూఖ% విద్యార్థి నాయకులపై పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ వర్మ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ దురుసుగా మాట్లాడుతూ ఎవడ్రా మీరు ఎందుకు వచ్చారు వెళ్ళండి లంజా కొడుకులారా అంటూనే ఎస్సీ, ఎస్టీ కులాల సంఘాల నాకొడుకులు వస్తున్నారు అంటూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకులపై భౌతిక దాడికి దిగాడు స్కూల్లో ఉన్న వినప రాడ్డుతో దాడి చేసి మర్రి మహేష్ ని అత్యంత తీవ్రంగా గాయపరిచాడు దాడిని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం కులం పేరుతో




దూషించి దాడి చేసిన స్మైలీ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. స్మైలీ పాఠశాలకు ఒక బ్రాంచ్ కి మాత్రమే పరిమిషన్ ఉంటే రెండు బ్రాంచీలు ఓపెన్ చేసి అక్రమంగా దందాలకు పాల్పడుతున్నారు. నిజాయితీగా విద్యార్థుల హక్కుల కోసం 50 సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు కనీసం నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలను ఫీజులను వసూలు చేస్తున్న ప్రభుత్వ విద్యాధికారులు జిల్లా కలెక్టర్ ఎంఈఓ, డీఈవో, ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా వారు ఇచ్చే కాసులకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు.తక్షణమే జిల్లాలో ఉన్న పర్మిషన్ లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా పెట్టన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు స్కూలుపై చర్యలు తీసుకుని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఖమ్మం డివిజన్ అధ్యక్షులు గాంధీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అజయ్ వెంకటేష్ రాకేష్ భాను చందు వేణు పాల్గొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర చిన్నపిల్లలకు ఆదర్శం కావాలి.

- మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర చిన్నపిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని మతికేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కోరినారు. జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నాగులవంచ ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఆశయ సాధన కోసం చిన్న వయసులోనే కష్టపడి చదవటం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. చాచా నెహ్రూకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకనేఆయనపుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నారనిఆయన తెలిపారు .కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండి రత్నాకర్ 20 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ బండి రత్నాకర్ చనిపోయి నేటికి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చింతకాని ప్రధాన కూడలి లోని రత్నాకర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నాన్నక గోపాలరావు,మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ,నాన్నక రామారావు,మల్లెల వెంకటేశ్వర్లు,కూచిపూడి సతీష్,తాళ్లూరి రాము,పగిడిపల్లి పానకాలు,ఏసుపోగు రాంబాబు,టీడీపీ జానిమియా,ఎన్నెబోయిన వెంకన్న,పొనుగోటి బాబు,యండపల్లి గోపి,పోతురాజు గోపాలరావు మరియు బండి రత్నాకర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా వ్యవసాయ విద్యుత్(%ూా+ూా%) లైన్



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ సబ్ బి స్టేషన్ నుంచి సీతంపేట వెళ్ళే 1%ర్% లైన్: బైరు నాగరాజు, బైరు బ్రహ్మం, అడపా మన్మధరావు పొలాలకు వెళ్ళే వ్యవసాయ బావుల(%ూా+ూా%) లైన్ చాలా క్రింద కు ప్రమాదభరితంగా ఉన్నాయి. రైతులు కాని పశువులు కాని మరణించాక మేలుకునే కంటే విద్యుత్ శాఖ వారు ముందే మేల్కొంటే మంచిది.. !
గ్రామస్తులు తెలియజేస్తున్నారు

# పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


- రఘునాథపాలెం మండలం రజబ్ అలీ నగర్ లో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల
- పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్- 15:** పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న- విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. అకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆదిరాజు సీతారామారావు మరణం తీరని లోటు..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-15**
రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించి, పదవి విరమణ పొందిన తర్వాత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛందంగా సహకరిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదిరాజు సీతారామారావు మృతి తీరని లోటని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవి విరమణ పొందిన ఉద్యోగి అయిన కీలకంగా ఉంటూ ఉద్యోగులు, అధికారులకు స్వచ్ఛందంగా సహకరించే మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గతంలో సీతారామారావు ఎందరో కలెక్టర్లకు సీసీగా పనిచేయడంతో పాటు తహసిల్దార్ గా పనిచేసి పదవీ విరమణ పొందారని, పదవీ విరమణ అనంతరం గత 10 సంవత్సరాలకు పైగా ఖమ్మం కలెక్టరేట్లో తన అనుభవంతో సమావేశాల మినిట్స్ రాస్తూ, ఉత్తరప్రత్యుత్తరాలు తదితర అంశాలలో అధికారులకు ఉద్యోగులకు సహకరిస్తూ అందరి మన్ననలు పొందారని, వారి సేవలు మరవలేనివని అన్నారు. మంచి అనుభవజ్ఞుడైన వ్యక్తి ని కోల్పోవడం బాధతో పాటు, తీర్చలేని లోటని కలెక్టర్ అన్నారు. సీతారాములు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఈషా సింగ్ కు అభినందనలు




**సికే న్యూస్ ప్రతినిధి**
ఈజిప్టులోని కైరోలో జరుగుతున్న
ఐ ఎస్ ఎస్ ఎఫ్ వరల్డ్ రైఫిల్ పిస్టోల్ ఛాంపియన్ షిప్ లో రెండు రజత పత కాలు ఒక కాంస్య పతకం గెలిచిన తెలంగాణ క్రీడాకారిణి ఇషా సింగ్ ను రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లు అభినందించారు.
25 మీటర్ల పిస్టల్ మహిళల విభాగంలో 70 సంవత్సరాల తర్వాత భారతదేశానికి పతకం సాధించి చరిత్ర సృష్టించిన ఇషా సింగ్ కు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతోతెలంగాణ యువ క్రీడాకారులు ప్రపంచ వేదికలపై అద్భుత ప్రదర్శన కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు

## భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -15:**
రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు.
రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.
గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.
ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డిఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు.
ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు.
రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.
సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు.
ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్
- ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -15**
ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని, లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.
నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు. ఐరాడ్ (ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.
బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్ధం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమయంలో ఖచ్చితంగా డ్రెయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనంగా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రివర్యులు 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థినులకు అవసరమైన వసతులు ఉండేలా భవనంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.
ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసిపల్ డిఇ ధరణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం




**నవంబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట:** బాలల దినోత్సవం ఒక పరిచయం, చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు బాలల దినోత్సవం అంగన్వాడి టీచర్ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు, వారు మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఒక ప్రత్యేక దినం, ఇది పిల్లల హక్కులు, సంక్షేమం, మరియు భవిష్యత్తు గురించి అవగాహన పెంచడానికి జరుపుకుంటారు భారత దేశంలో ఈ దినోత్సవాన్ని నవంబర్ 14న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు ఇది భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి,
బాలల దినోత్సవం చరిత్ర 1954లో భారత ప్రభుత్వం నవంబర్ 14 బాలల దినోత్సవంగా ప్రకటించింది, నెహ్రూజి పిల్లలతో కలిసి ఉండటం ఇష్టపడేవారు, వానిరి చిన్నారులను చాచా చిన్న పిల్లల మామ అని పిలిచేవారు, 1989లో యునైటెడ్ నేషనల్ యుఎన్ నవంబర్ 20న ప్రపంచ బాలల దినోత్సవంగా ప్రకటించింది, పిల్లల హక్కుల రక్షణ: పిల్లలకు విద్య, ఆరోగ్యం, ఆప్యాయత, మరియు భద్రత అనే హక్కులు ఉన్నాయని గుర్తు చేయడం, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, పిల్లల దేశ భవిష్యత్తు నాయకులు వారికి సాకార ఆత్మకంగా పెంచడం, సామాజిక అవగాహన: పిల్లల పట్ల సమాజం సానుకూల దృక్పథం కలిగి ఉండటం, బాలల దినోత్సవం వేడుకలు: పాఠశాలల్లో క్రీడాలు, సంస్కృతి కార్యక్రమాలు మరియు పోటీ కార్యక్రమాలు నిర్వహించాలి,

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విజయోత్సవసంబరాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పక్క ప్రణాళికతోసి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు
బిజూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో నాగులవంచ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించటం జరిగింది
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ,కాంగ్రెస్ అధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు వెంకటేశ్వరరావు
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచాకాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణంఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మల్లు భట్టి విక్రమార్క గారు అవిశ్రాంతంగా పని చేశారని అన్నారు.
ఈ విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాగులవంచ,
మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**సి కే న్యూస్ ప్రతినిధి, నవంబర్ 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు.
ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని,
ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు
బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు



## శ్రీ చైతన్య స్కూల్ ఖమ్మం 1 బ్రాంచ్‌లో

# ఘనంగా బాలల దినోత్సవం

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం

శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం 1 బ్రాంచ్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సు పోటీల్లో మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు సైనికులు, పోలీస్ అధికారులు, వైద్యులు, న్యాయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు వంటి వేషధారణలతో అందర్నీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్యాలు, గీతాలు, పాత్రధారణలు, కథా వివరణలతో కార్యక్రమాన్ని మరింత అందంగా మార్చారు. తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ప్రిన్సిపాల్ రావూరి నివేదిత గారు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, బాలల హక్కులు, వారి సృజనాత్మకత మరియు విద్యాభివృద్ధి గురించి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ మధుర్ పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ మరియు అధ్యాపకుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.